క్లుప్తంగా

ఎన్నికల నిర్వహణపై అభినందన


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న రంగారావు

పాల్వంచ: సమర్థవంతంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం పట్ల కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రియాంకకు, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వినీత్‌కు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ప్రతీఒక్కరు ఓటు వినియోగించుకోవడంతో పాటు, ప్రతిష్టాత్మకంగా ఎన్నికల ఫలితాలు ప్రకటించారన్నారు. అధికారులను సమన్వయంతో పని చేయించి విజయం సాధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు జలీల్, ఆంతోటి పాల్ పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

పాల్వంచ: ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 11వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏఐ కోఆర్డినేటర్ జి.భాస్కరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్ ఒకే సంవత్సరంలో ఐదు సబ్జెక్టులు పూర్తి చేసుకోవచ్చని, గృహిణులు, వ్యాపార రంగంలో ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9866806532 నంబరులో సంప్రదించాలని కోరారు.

10న హైదరాబాద్ తరలిరండి..

కొత్తగూడెంటౌన్: 10వ తేదీన హైదరాబాద్‌లో మాసబ్ ట్యాంక్ వద్ద జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరగనున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మూడో కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ కోరారు. బుధవారం కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్‌కుమార్, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, జీవీ హరిప్రసాద్, గాజుల రామ్మూర్తి, కిరణ్ ముదుల్కార్, బి.చిరంజీవిరావు లక్కినేని సత్యనారాయణ, జీకే అన్నపూర్ణ, దేవేందర్, రాధాకృష్ణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

కూలిన విద్యుత్ స్తంభాలు



కేశవాపురంలో ఒరిగిన విద్యుత్ స్తంభాలు

పాల్వంచ: వర్షాలతో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. మండలంలోని కేశవాపురంలో బుధవారం 11కేవీ పలు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తృటిలో ప్రమాదం తప్పిందని స్థానికులు వాపోయారు. స్తంభాలు ఏర్పాటు చేసేప్పుడు అధికారులు, కాంట్రాక్టర్ సరైన లోతు లేకుండా, అడుగున కాంక్రీట్ వేయకుండా ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రమాదాలు జరిగాయని స్థానికులు వాపోతున్నారు. సమాచారం అందుకున్న ఎన్‌పీడీసీఎల్ సిబ్బంది వాటిని సరిచేసే పనులు చేపట్టారు.

'మిచాంగ్'తో అపార పంట నష్టం

వరి కోతలు ముమ్మరంగా సాగుతుండటంతో పంట చేతికి వచ్చినట్లేనని అన్నదాతలు సంబురపడిపోయారు. ఈ క్రమంలో రెండు రోజులుగా మిచాంగ్ తుపాన్ రైతులను కోలుకోలేని దెబ్బ తీసింది. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు నీటిపాలయ్యాయి. పలుచోట్ల రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు కల్లాల్లో నిల్వ ఉంచారు. పట్టాలు కప్పినప్పటికీ పంటను కాపాడుకోలేకపోయారు. కోసిన వరి కుప్పలు వరదలో కొట్టుకపోయాయి. మిర్చి, మొక్కజొన్న తోటలు నేలమట్టమయ్యాయి. పత్తి చెట్ల నుంచి కారిపోయి నల్లబారిపోతోంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు పలు గ్రామాల్లో రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. – సాక్షి నెట్‌వర్క్


సుజాతనగర్: నేలవాలిన వరి


చుంచుపల్లి: పెనగడపలో దెబ్బతిన్న వరిపంటను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు


నేలవాలిన మొక్కజొన్న


టేకులపల్లి: మూడుతండాలో తడిసిన వరి పనలు


జూలూరుపాడు: వరి మడిలో నీటిని బయటికి పంపుతున్న రైతులు


పాల్వంచ: జగన్నాథపురంలో వరిపనలు చూపుతున్న రైతు


దంతెలబోరలో వరి మెద చూపుతున్న రైతులు


దెబ్బతిన్న మిర్చితోటను చూపిస్తున్న రైతు


కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురంలో...


జూలూరుపాడు: గుండ్లరేవులో...


సుజాతనగర్: వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ


లక్ష్మీదేవిపల్లి వద్ద వాగు దాటుతున్న స్థానికులు


చుంచుపల్లి: పెనుబల్లిలో లోలెవల్ వంతెనపై నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న అధికారులు


ఇల్లెందురూరల్: పోలారంలో ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి వరిని పరిశీలిస్తున్న అధికారులు


మిర్చితోటను రైతులతో కలిసి పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు


ఇల్లెందురూరల్: మాణిక్యారంలో నేలవాలిన మొక్కజొన్న


టేకులపల్లి: మద్రాస్‌తండాలో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు


సుజాతనగర్: లక్ష్మీదేవిపల్లిలో...


జూలూరుపాడు: వినోబానగర్‌లో వరి పంటను చూపిస్తున్న రైతు

'ఆమె'కు అండగా నిలవని మహిళలు

- ఇల్లెందు నియోజకవర్గంలో 1,11,658 మహిళా ఓటర్లు
- ఓటు వేసిన 89,418 మంది..
- హరిప్రియకు పోలైనవి 51,016



ఇల్లెందు: ఇల్లెందు నియోజకవర్గ ఓటర్లలో పురుషుల కంటే అత్యధికంగా మహిళలే ఉన్నారు. 1,07,909 మంది పురుషులు ఉండగా 1,11,658 మంది మహిళలు ఉన్నారు. మహిళా ఓటర్లు కూడా మహిళా ఎమ్మెల్యే అభ్యర్థికి అండగా నిలువ లేదు. మహిళా ఓట్లలో దాదాపు సగం 51,016 మంది మాత్రమే హరిప్రియకు వేశారు.

ఇల్లెందు నుంచి పలు దఫాలు మహిళలు పోటీ పడినప్పటికీ 2018లో తొలిసారి మహిళా ఎమ్మెల్యేగా గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి సత్యవతి తర్వాత హరిప్రియ మాత్రమే చట్టసభలో అడుగు పెట్టారు. ఇక ఉమ్మడి జిల్లాలో చూస్తే వైరా నుంచి 2014లో బానోతు చంద్రావతి గెలుపొందారు. ఆమె తర్వాత 2018లో హరిప్రియ, ప్రస్తుతం రాగమయి ఉన్నారు. బీఆర్‌ఎస్ నుంచి ఏకైక మహిళా ఎమ్మెల్యేగా బరిలో నిలిచిన హరిప్రియ రెండోసారి ఓటమి పాలయ్యారు.

పూర్వం కాలం ఇల్లెందులో...

1978లో ఇల్లెందును ఎస్టీ నియోజకవర్గంగా ప్రకటించిన తర్వాత 2014 వరకు ఎన్నికల్లో గెలిచిన వారందరూ పురుషులే. 2018లో జరిగిన ఎన్నికల్లో ముగ్గురు మహిళలు పోటీ చేశారు.

బీజేపీ నుంచి మోకాళ్ల నాగ స్రవంతి, కాంగ్రెస్ నుంచి బానోతు హరిప్రియ, ఇండిపెండెంట్‌గా మోకాళ్ల ప్రగతి పోటీలో నిలవగా హరిప్రియను విజయం వరించింది. 2004లో టీడీపీ టికెట్‌పై మాలోత్ కల్పనాబాయి పోటీ చేసి 34,030 ఓట్లు సాధించారు. 2014లో టీడీపీ నుంచి బానోతు హరిప్రియకు టికెట్ కేటాయించారు. ఆమెకు 33,531ఓట్లు వచ్చాయి. ఆమెతో పాటు ఇండిపెండెంట్‌గా గుగులోతు విజయ పోటీ చేయగా 295 ఓట్లను మాత్రమే సాధించారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

పాల్వంచ: 8వ తేదీ నుంచి 10 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పాల్వంచ కేటీపీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు హెచ్.సాయి సృజన్, బి.భరత్ కుమార్ ఎంపికయ్యారు. ఇటీవల ఉమ్మడి జిల్లా ఎంపికల్లో భాగంగా వీరు ప్రతిభ కనబరిచారు. వీరిని బుధవారం ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు సంగమేశ్వరరావు, మాధవి, పూర్ణచందర్‌రావు, నాగ మహాలక్ష్మి, శంకర్, శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్ అభినందించారు.


ఎంపికైన సాయి సృజన్, భరత్ కుమార్

ప్రమాదకరంగా ఎస్సీ కాలనీలో ఇళ్లు

కొత్తగూడెంఅర్బన్: మిచాంగ్ తుపాన్ కారణంగా కొత్తగూడెంలోని పాతకొత్తగూడెం ఎస్సీ కాలనీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ కాలనీలో దాదాపు 50 ఇళ్లకు పైగా శిథిలావస్థకు చేరి ఉన్నాయి. వీటిని 1995లో అప్పటి ప్రభుత్వ పథకాలతో నిర్మించుకున్నారు. ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. నాలుగేళ్లుగా ఆ కాలనీలోని ఇళ్లు ఒక్కొక్కటిగా కూలిపోవడం మొదలయ్యాయి. కొన్ని ఇళ్ల గోడలకు బీటలు వచ్చాయి. మరికొన్ని పడిపోగా, కొన్ని పడేందుకు సిద్ధంగా ఉన్నాయి. స్లాబులు కురవడంతో ఇళ్లలో నీరు చేరుతోంది. దీంతో ఇళ్లలో గోడలకు కరెంట్ షాక్ వస్తోంది. దీంతో ప్రజలు ఆయా ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. ఎప్పుడు వర్షం పడినా ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం తుపాన్ కారణంగా శిథిలావస్థకు చేరిన ఇళ్లు నాని మరింత ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వర్షాకాలం అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు ఆ కాలనీకి వెళ్లి ఆయా ఇళ్లలోని ప్రజలను పునరావస కేంద్రానికి తరలిస్తారు. కానా శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచనలు చేయడం లేదు. దీంతో పాటుగా పట్టణంలోని సూపర్‌బజార్ సెంటర్, మేదరబస్తీ, గణేష్ టెంపుల్ ఏరియా, గొల్లగూడెం వంటి ఏరియాలలో కూడా ఇళ్లు శిథిలావస్థకు చేరాయి.


పాతకొత్తగూడెంలోని ఎస్సీ కాలనీ

ప్రతి ఏడాది వర్షాకాలం మున్సిపల్ అధికారులు ఆయా ఇళ్లకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

ఇళ్లు నిర్మించాలని కోరతున్న బాధితులు...

పాతకొత్తగూడెం ఎస్సీ కాలనీ ప్రజలు నాలుగేళ్ల నుంచి వర్షాలకు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు. వర్షం పడినప్పుడల్లా బాధితులను పునరావస కేంద్రానికి తరలిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇళ్లు కట్టిస్తామని హామీలిస్తున్నారే తప్ప, కార్యచరణ చేపట్టడం లేదని బాధితులు వాపోతున్నారు. కాలనీ ప్రజలంతా కూడా కూలీ పనులు చేసుకొని జీవనం సాగించేవాళ్లే. దీంతో కనీసం మరమ్మతులు చేయించుకోవడానికి కూడా డబ్బులు లేవని రోదిస్తున్నారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వమే ఆదుకోవాలని, ఇళ్ల నిర్మాణం చేయించాలని కోరుతున్నారు.

పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయండి

ఇల్లెందు: రెండు రోజులుగా మిచాంగ్ తుపాను వల్ల కురుస్తున్న వర్షాలకు పట్టణం అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడి చెత్త అక్కడే ఉంది. అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా శానిటేషన్ కార్యక్రమం చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ యాదగిరి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పారిశుద్ధ్య పనులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. డ్రెయినేజీలు శుభ్రం చేయాలని, వర్షపు నీరు రోడ్ల మీద నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. మోడల్ మార్కెట్‌లో టెండర్ విధానం ద్వారా షాపుల వేలం వేయాలని సూచించారు. ట్యాక్స్‌లు సకాలంలో చెల్లించేలా చూడాలని ప్రజలను కోరారు.

పర్మిషన్ లేని కట్టడాలను గుర్తించి ఆయా యజమానులకు నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో కమిషనర్ యాదగిరి, డీఈ నవీన్, మేనేజర్ అంకుషావళీ, కౌన్సిలర్లు నవీన్, రవి, రవీందర్, ఏఓ శ్రీనివాసరెడ్డి, ఆర్‌ఐ శ్రీనివాస్, ఏఈ శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు, జవాన్లు పాల్గొన్నారు.

శాశ్వత గృహవసతి కల్పించాలి

సింగరేణి(కొత్తగూడెం): మించాగ్ తుపాన్‌తో నిర్వాసితులుగా మారిన పాత కొత్తగూడెం దళిత కాలనీ కుటుంబాలకు శాశ్వత గృహవసతి కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా కోరారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని పాత కొత్తగూడెం దళిత కాలనీని బుధవారం ఆయన సందర్శించారు. బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ... నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పాతకొత్తగూడెం దళిత కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసిందని, ఈ గృహాలు ప్రస్తుతం శిథాలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వీరిని పట్టించుకోవలేదని ఆరోపించారు. వర్షాలు కురుస్తున్నప్పుడు పునరావాస కేంద్రాలకు తరలించి చేతులు దులుపుకున్నారే కానీ శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామ వంతెనను సందర్శించారు. ఇక్కడ రాకపోకలు స్తంభించి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే కొత్త బ్రిడ్జి నిర్మించాలని కోరారు. టూ టౌన్ సీఐ రమేష్‌కుమార్, నాయకులు కంచర్ల జమలయ్య, నిమ్మగడ్డ వెంటకేశ్వర్లు పుట్టి భాగ్యలక్ష్మి, కిలారు ప్రసాద్, రామారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌కు నివాళి

కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. నీకోసం జీవిస్తే నీలోనే ఉంటావు... ప్రజలకు కోసం జీవిస్తే ప్రజల మధ్య ఉంటావు... అన్న బాబా సాహెబ్ ఆశయ సాధనకు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


పాల్వంచ: సాంఘిక సంక్షేమ పాఠశాలలో... నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


ఇల్లెందు: హైదరాబాద్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య


నివాళులర్పిస్తున్న మాదిగ జేఏసీ నేతలు


కొత్తగూడెంఅర్బన్: బీఎస్పీ ఆధ్వర్యంలో...


సుజాతనగర్: మాట్లాడుతున్న నాయకులు


టేకులపల్లి: బోడు గ్రామంలో...


జూలూరుపాడు: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...


సింగరేణి(కొత్తగూడెం): నివాళి అర్పించిన సాబీర్‌పాషా, దళిత నాయకులు


టేకులపల్లి: మండల కేంద్రంలో...